RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 04 గురువారం సంపుటి : 29 సంచిక : 205




2లో

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు దుర్మరణం

# జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు




అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 3): జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. రైతులను భయానికి గురి చేసేలా వ్యాపారులు ఎవరైనా ప్రవర్తించినా,అక్రమంగా యూరియాను నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా పీ.డీ.యాక్ట్ ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల, ఇతర అధికారులు ఈ వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని,ప్రస్తుతం 70 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని, ఈ నెలాఖరుకు మరో 1,80,000 మెట్రిక్ టన్నులు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. యూరియాకు కొరత లేదని, వీటిని ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. అనంతరం మార్కాపురంసబ్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, ఆర్డీవోలు,మండలస్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబరు నెలకు 4273 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమనిప్రభుత్వానికి ప్రతిపాదించామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 5155 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాకు సరఫరా చేసిందన్నారు. ఇందులో 70 శాతం మార్క్ఫెడ్ ద్వారా, 30 శాతంప్రైవేట్ డీలర్స్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులకు ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ( ఆర్.ఎస్.కే ) వారీగా సాగైన విస్తీర్ణం, యూరియా అవసరం, ప్రస్తుత నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి తెలియజేయాలని ఆమె చెప్పారు. ఈ విషయంలో మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ - పంట, ల్యాండ్ రికార్డ్స్, రైతుల ఆధార్ కార్డు వివరాల ఆధారంగా యూరియాను పంపిణీ చేయాలని చెప్పారు. ఏదైనా ఆర్.ఎస్.కె.లో అవసరం కన్నా తక్కువ నిల్వలు ఉంటే సమీపంలోని ఆర్.ఎస్. కె. నుంచి తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్.ఎస్.కే., ప్రైవేటు షాపుల వద్ద పంపిణీ చేసే సమయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలతో పర్యవేక్షించేలా

2లో

## అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 3): అనారోగ్యం కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఇరువురు నాయకులను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు పరామర్శించారు.

2లో

## స్త్రీ శక్తి సూపర్ డూపర్ హిట్ - ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 3): పట్టణంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పిలుపు మేరకు స్త్రీ శక్తి కార్యక్రమమునకు వేలాదిగా మహిళలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొదటిగా దోర్నాల బస్టాండ్ లోని అన్న స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మహిళలతో కలిసి నాయుడు బజార్, అమ్మవారి శాల, గడియార స్తంభం నుండి తిరిగి దోర్నాల బస్టాండ్ కు చేరుకొని అన్నగారి విగ్రహం వద్ద ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ వైసిపి నాయకులు మోసం గ్యారంటీ అంటూ ప్రజల దగ్గరికి వస్తున్నారని మోసం చేసింది వైసిపి నాయకుల లేక మేమా అని ప్రశ్నించారు.వైసిపి ప్రభుత్వంహయాంలో రాష్ట్రంలో రోడ్లు గుంతల మయంగా మారాయని గత పాలకులు కనీసం ఒక్క తట్ట మట్టి అయినా రోడ్లకు పోసారా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశామని గత పాలకులు శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారని కానీ ఇంకా రెండు సంవత్సరాలు నిరంతరాయంగా పనిచేస్తేనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని అన్నారు.మేమంతా మిత్రపక్షాలతో కలిసి మార్కాపురం ప్రత్యేక జిల్లా ఉద్యమం రెండు నెలల కాలం పాటు చేశామని కానీ రోడ్డును పోతూ వైసిపి నాయకులు నవ్విపోయారని కనీసం వైసిపి నాయకులు మార్కాపురం జిల్లా ప్రస్తావన తేవడానికి భయపడిపోయారని అన్నారు. ప్రజలను పచ్చిగా దగా చేసింది గత వైసిపి పాలకులు కాదా అని ప్రశ్నించారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి

2లో

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు దుర్మరణం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,త్రిపురాంతకం (సెప్టెంబర్ 3): మండల పరిధిలోని అన్నసముద్రం మెట్ట వద్ద అనంతపురం-గుంటూరు జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. త్రిపురాంతకం మండలంలోని పాత అన్న సముద్రంకు చెందిన పి. రాజు కొండమ్మ అనే దంపతులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఫోర్ వీల్ ట్రాలీ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో వారికి తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందారు.. విషయం తెలుసుకున్న త్రిపురాంతకం సిఐ అస్సాన్, ఎస్ఐ శివబసవరాజు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం పంపిణీ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యాత్మక పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉన్న ప్రాంతంలో పోలీసులను కూడా పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు డీలర్లతో జిల్లాస్థాయిలో తాను కూడా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. యూరియా అందటంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకు వచ్చేలా కలెక్టర్ కార్యాలయంలో 83310 57078 నంబరుతో ప్రత్యేక కాల్ సెంటరును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## స్త్రీ శక్తి సూపర్ డూపర్ హిట్ - ఎమ్మెల్యే కందుల

మొదటి పేజీ తరువాయి

పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని ఇప్పటికే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం నాణ్యంగా అందిస్తున్నామని, పెన్షన్లను ప్రతి నెల ఒకటో తేదీ ఇంటింటికి వెడలి లబ్ధిదారులకు అందిస్తున్నామని, ఇచ్చిన మాట కట్టుబడి తల్లి కి వందనం పేరుతో ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు అకౌంట్ లో ఇప్పటికే జమ చేశామని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇప్పటికే అమలు చేశామని మూడు విడతలుగా సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. స్త్రీలకు స్త్రీ శక్తి పథకం పేరుతో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. రాష్ట్రంలో యువతకు తొమ్మిది లక్షల ఉద్యోగాలు కల్పన ధ్యేయంగా అనేక మల్టీ నేషనల్ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వస్తున్నామని తద్వారా లక్షల మందికి ఉపాధి చేకూరుతుందని అన్నారు. వైసిపి పార్టీ అంటేనే మోసపు పార్టీ అని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మాటమీద నిలబడి పనిచేసే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాలు వార్డుల నుంచి మహిళలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేశారు.

## అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజీ తరువాయి

పట్టణం లోని 9 వ బ్లాక్ నందు మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వాలిచెర్ల కేశవరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో గుండెసంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న అన్నా రాంబాబు, కేశవరావు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈయన వెంట గోపాలుని హరిహరరావు,అనఘా సుబ్బారావు,కమలపురి శ్రీనివాస్,వాలిచర్ల సాయి తదితర బ్రాహ్మణ ప్రముఖులతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు సలీం, కౌన్సిలర్ కొత్త కృష్ణ తదితరులు ఉన్నారు.మాదిరెడ్డి గురవారెడ్డి ని పరామర్శించిన అన్నా పట్టణం లోని 10 వ బ్లాక్ నందు మాదిరెడ్డి గురువారెడ్డి, ఇటీవల కాలంలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా అన్నా రాంబాబు, గురువా రెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అన్నా వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు సలీం, కౌన్సిలర్ సిరాజ్, నాయకులు సుబ్బారావు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సీఐ, ఎస్ఐ





అగ్నిన్యూస్,కంభం(సెప్టెంబర్3): ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ వారి సూచన మేరకు కంభం సీఐ మల్లికార్జున, బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి బేస్తవారిపేట, అర్ధవీడు, కంభం మండలాలకు సంబంధించిన వ్యవసాయ అధికారులు బుధవారం మూడు మండలాలలోని ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు మండలాలలో యూరియా కొరత లేదని, రైతులకి కావలసిన మోతదులో యూరియా సమృద్ధిగా ఉంది అన్నారు. కావున ఎవరు యూరియా కొరత ఉంది అనే వదంతులు నమ్మవద్దని, రైతులు కూడా కంగారు పడి అవసరానికి మించి కొనుగోలు చేసి స్టాక్ చేయవద్దని తెలియజేశారు. అలాంటి వదంతులను ఎవరు నమ్మవద్దని తెలిపారు. రైతులకి కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందన్నారు.

## సేవారత్న అవార్డు కు ఎంపికైన షేక్ మహబూబ్ వలి



అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్ 3): మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి కి రాష్ట్ర స్థాయిలో సేవా రత్న అవార్డు కు ఎన్నికైనట్లు ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ ఆహ్వాన పత్రిక పంపించారని షేక్ మహబూబ్ వలి తెలిపారు. సెప్టెంబర్ 7 వ తేదీన కడపలో జరగనున్న కార్యక్రమం లో అవార్డు ప్రధానం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## చికెన్ వ్యర్థాలపై చర్యలు తీసుకోండి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్3): మండలంలో చికెన్ వ్యర్థాలను చేపలకు వినియోగిస్తున్నారని ఈ విషయమై చర్యలు చేపట్టాలని కోరుతూ సంబంధిత అధికారులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండలంలో పలు చికెన్ దుకాణాలలో వ్యర్థాలను వాహనాలు పెట్టి మరి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని వాటిని ఆయా చేపల యాజమాన్యం కు అందించడంతో వారు వాటిని చేపలకు ఆహారంగా వేస్తున్నారని వాటి వలన ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఈ విషయమై చర్యలు చేపట్టాలని వారి కోరారు. వ్యర్థాలను వినియోగించడం వలన ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వారు సంబంధిత అధికారులకు తెలియజేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వెంటనే పత్రాన్ని తహసిల్దార్, సిఐకు అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మ్యాజిక్ డ్రైన్స్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందుల



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్3): శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో బుధవారం మ్యాజిక్ డ్రైన్స్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మ్యాజిక్ డ్రైన్స్ వల్ల గ్రామాల్లో పారిశుద్ధ లోపం తలెత్తదని నీళ్లు ఎప్పటికప్పుడు భూమి లో ఇంకిపోతాయని తద్వారా గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగి బోర్లు సైతం రీఛార్జ్ అవుతాయని సాధారణంగా ఒక గ్రామానికి సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి కోట్లాది రూపాయలు అవసరమని కానీ ఈ మ్యాజిక్ ట్రైన్స్ అతి తక్కువ ఖర్చుతో నిర్మించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసెఫ్, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రేవతి, విఆర్ఓ వీఆర్వో కళ్యాణి,ఏపీవో నాగరాజు, ఈసీ బెల్లంకొండ, టి ఏ నాయక్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల శ్రీనివాసులు యాదవ్, కందుల శేఖర్ రెడ్డి, తమ్మిశెట్టి శ్రీనివాసులు, పగిడి ఆవులయ్య, పిన్నిక అల్లూరయ్య, లక్ష్మణ్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## యాచకుడి ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు



అగ్ని న్యూస్, పొదిలి (సెప్టెంబర్ 3): మార్కాపురం వెళ్లే క్రమంలో వేప చెట్టు కింద పండుకున్న యాచకుడి పైకి బస్సు దూసుకెళ్లడంతో ప్రమాదం జరిగింది. దీంతో యాచకుడికి రెండు కాళ్ళు నుజ్జు నుజ్జు అయ్యాయి. స్థానిక ప్రజలు, డ్రైవర్,కండక్టర్ యాచకుడ్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ బస్సు మార్కాపురం డిపో చెందింది గా స్థానికులు గుర్తించారు.

## రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్3): పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు మండలంలో గోల్లవిడిపి, కొలుకుల రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. తద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని లాభసాటి వ్యవసాయం చేసుకోనవచ్చునని సూచించారు. ప్రకృతి సిద్ధంగా లభించేటటువంటి పేడ ఎరువు, పచ్చి రొట్టె ఎరువులు వేయడం ద్వారా భూసారాన్ని, సేంద్రియ కర్బనం పెరుగుతుంది అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులైనటువంటి ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, జీవ సంబంధమైన ఎరువులను ఉపయోగించడం ద్వారా పెట్టుబడి తగ్గించుకుని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చనీ తెలిపారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న, పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయనీ ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. రైతులెవరు అధైర్య పడవద్దు అని తెలిపారు. ఎక్కడైనా ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపైన చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ప్రత్తి పంటలో ఎక్కువగా వివిధ రకాలైన రసం పీల్చే పురుగులను గమనించడం జరిగింది. ఈ రసం పీల్చే పురుగులు ఆకు అడుగు భాగం లో ఉండి రసాన్ని పీల్చడం వలన ఆకులు ముడుచుకొని పెళుసుగా మారతాయి. రసం పీల్చే పురుగుల నివారణకు ఒక ఎకరానికి 20 పసుపు, బులుగు జిగురు అట్టలను మార్చుకోవాలని సూచించారు. రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయం గా మొక్కజొన్న, కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద, పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తోంది కార్యక్రమం తో రైతులకు ప్రయోజనం - ఏఓ దేవిరెడ్డి

అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్3): మండలంలోని సూదనగుంట, తుమ్మగుంట గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలనీ, వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉపయోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. కంది పంట లో కలుపు విషయం లో తీసుకోవలసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఉద్యాన శాఖ లో 50 % సబ్సిడీ లో ప్యాకింగ్ హౌసెస్ లు పండ్ల తోటల్లో వచ్చిన కాయల్ని గ్రేడింగ్, సార్టింగ్ , క్లీనింగ్ చేసి నిలవ చేసేందుకు ఈ ప్యాక్ హౌస్ ఉపయోగ పడుతుందన్నారు. 30లి20 అడుగుల పొడవు వెడల్పు తో రేకు లేదా ఆస్బెస్టాస్ రూఫ్ వేసి రూమ్ ను కట్టు కోవాలనీ అలాగే 2000 లీ. నీటి ట్యాంక్ పెట్టాలని సూచించారు. గ్రేడింగ్ టేబుల్ ప్లాస్టిక్ క్రెట్స్,వుడెన్ పాలెట్ లాంటి వస్తువులు పెట్టాలి. ఈ రూమ్ పూర్తి ఖర్చు 4%-%5 లక్షలు వస్తుంది .రాయితీ 2 లక్షలు వస్తుంది . పూర్తి వివరాల కోసం రైతు సేవ కేంద్ర సిబ్బందినీ లేదా ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించగలరు అని తెలిపారు. కూరగాయలు సాగు చేస్తున్న రైతులు కి హెక్టారు కి 24,000 రూపాయలు, పూల సాగు కి హెక్టారు కు 20,000 రూపాయలు అలాగే పండ్ల తోటలకి 40% రాయితీ లభిస్తుంది అని తెలియజేశారు తైవాన్ స్ప్రేయర్స్ 10,000 రాయితీ లభిస్తుందనీ అలాగే డ్రిప్, స్ప్రింక్లర్స్ కూడా రాయితీ లో అందిస్తున్నారు అని ఉద్యాన శాఖ అధికారిని (ఇంచార్జి ) ధన లక్ష్మి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీలేఖ ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పురాతన ఆలయం కు శంకుస్థాపన



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్3):పట్టణంలోని వస్తాదు వీధిలో ఉన్న పురాతన రామాలయం కు స్థానికులు ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చర్యలు చేపట్టారు. గత రెండు వందల సంవత్సరాల క్రితం కాపు వంశస్థులు ఆ ప్రాంతంలో పూజలు నిర్వహించారు.కాలక్రమేన పూజలు నోచుకోకపోవడంతో శిధిలావస్థకు చేరి కేవలం మొండి గోడలు మాత్రమే నిలిచాయి. పరిస్థితి గమనించిన నాటి వంశస్థులు ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. విగ్రహాలు ఏర్పాటు చేశారు పూజలు చేపట్టారు. త్వరలోనే దాతల సహకారంతో ఆలయాన్ని పున: నిర్మిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాసరావు,కాపు పెద్దలు రువ్వల పాలంకయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, రవి సానే హేమంత్ నాయుడు తదితరులు ఉన్నారు.

# ఓబులక్కపల్లి పాఠశాలలో ఒకేషనల్ ల్యాబ్ ఏర్పాటు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్3): మండలంలోని ఓబులక్కపల్లి ఉన్నత పాఠశాల యందు ఒకేషనల్ ( వృత్తి విద్య) ల్యాబ్ ను పెద్దారవీడు మండల విద్యాశాఖాధికారి ప్రగడ శ్రీనివాసులు ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం.కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఒకేషనల్ ట్రేడ్లు ఎలక్ట్రానిక్స్, రిటైల్, హెల్త్ కేర్ ఉన్నాయని, మండలంలో ఓబులెక్కపల్లె ఉన్నత పాఠశాల 500 మంది విద్యార్థులతో ఉన్నందున పి యం శ్రీ పాఠశాల గా ఎంపికైనదని, పి యం శ్రీ పథకము ద్వారా సమకూర్చబడిన రూ. 4,50,000 విలువ గల పరికరాలతో ఒకేషనల్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ వృత్తి విద్య ద్వారా విద్యార్థులు తమ కెరీర్ ను మెరుగు పరుచుకోవాలని సాంకేతికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# అందరికీ ఆదర్శంగా తమ్మడపల్లి పాఠశాల



## -1వ తరగతి లో 37 మందితో మండలంలో టాప్

### యంఇఓ ఆంజనేయులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్3): మండలంలోని తమ్మడపల్లి , గుర్రపుసాల , గంగుపల్లి, బట్టువారిపల్లి పాఠశాలలను యంఇఓ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు.తనిఖీ లో భాగంగా పాఠశాలల అన్నీ రికార్డులు , రిజిస్టర్ లు పరిశీలించారు. పాఠశాలలలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని హెచ్ ఎం లను, ఉపాధ్యాయులను ఆదేశించారు.అన్ని పాఠశాలల్లో విద్యార్థులు విద్యార్థిమిత్ర కిట్లతో , పాటు ప్రతి రోజు యూనిఫామ్ వేసుకొనేలా చూడాలన్నారు. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి హోలిస్టిక్, ప్రోగ్రెస్ కార్డులలో, ఆన్లైన్ లో ఫలితాలు పూర్తి చేయాలనీ తెలిపారు. విద్యార్థి ప్రగతి పత్రాలు విద్యార్థులకు యివ్వాలనీ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మార్కులు తెలపాలని ఆయన కోరారు. యం ఈ ఓ టాపర్లతో సెల్ఫీ దిగి బహుమతులు ఇచ్చి విద్యార్థులను అభినందించారు.మధ్యాహ్న భోజనపధకం , టాయిలెట్ రూమ్ ల నిర్వహణ , పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలనీ , ఎక్కడైనా అవకతవకలు జరిగితే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.విద్యార్థుల సామర్థ్యాలు , నైపుణ్యాలు సంతృప్తికరంగా వుందన్నారు. ఇంకా మెరుగు పడాలని కోరారు.మండలంలో పరీక్షలు నిర్వహణ , పరీక్షా ఫలితాలు ఆన్ లైన్ , విద్యార్థుల స్థాయి పరిశీలనకు మండల కమిటీలు ఏర్పాటు చేశామనీ త్వరలో పరిశీలనకు వస్తారనీ తెలిపారు.తమ్మడపల్లి పాఠశాల లో ఒకటోతరగతిలో మండలంలోనే అత్యధికంగా 37 మందిని చేర్చి, పాఠశాల రోల్ గత సంవత్సరం (99) కంటే ఎక్కువ (129) పెంచిన హెచ్ యం బాల కోటేశ్వర రావు ను ,తల్లి దండ్రులను యంఇఓ అభినందించారు



# రాహుల్ గాంధీ చిత్రపటాలను దగ్ధం చేసిన బిజెపి నాయకుల పై కేసులు నమోదు చేయాలి

## సిఐ ని కలిసి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్3):మార్కాపురం పట్టణంలో పార్లమెంటు లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటాలను పెట్రోలు ఏసీ కాల్చడానికి నిరసనగా బుధవారం మార్కాపురం పట్టణం సిఐకి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ రిహానాబాను వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది.లోక్ సభ ప్రతిపక్ష నాయకుడికి భారత రాజ్యాంగం ఒక క్యాబినెట్ మంత్రి హోదా కలిగినటువంటి నాయకుడు రాహుల్ గాంధీ గారి చిత్రపటాలను కాలుస్తూ కాళ్లతో తొక్కుతూ ఇలాంటి అగత్యానికి పాల్పడినటువంటి బిజెపి నాయకులపై చట్టపర మైనటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు. ఎందుకంటే కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదా కలిగిన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను తగలబెట్టరాదనీ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను తగలబెడితే ఎలా చట్ట విరుద్ధం అవుతుంది వీరి చర్య కూడా చట్టవిరుద్ధమే అసలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి తల్లిని వారి కుటుంబం గురించి గానీ ఏ మాట మాట్లాడలేదు బీహార్ లో జరుగుతున్న ఓట్ చోరీ ర్యాలీలో ఎవరో ఒక్కరు అన్న మాటలను దానిని రాహుల్ గాంధీ కి అంటగట్టారన్నారు. ఈ విషయం బిజెపి నాయకులకు కూడా తెలుసు అయినా రాహుల్ గాంధీని ఆ ప్రతిష్ట పాలు చేసేందుకు బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ క్రమంలో మార్కాపురం పట్టణంలో గడియార స్తంభం దగ్గర పోలీస్ స్టేషన్ ఎదురుగా బిజెపి నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాలను కాల్చారని వీరిలో మార్కాపురం పట్టణ బిజెపి అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు,మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు,శాసనాల సరోజినీ, టి లక్ష్మి సతీష్ కుమార్ ,ప్రవీణ్, శివప్రసాద్ ,మురళి ,రంగారావు సుబ్బారావు,షబానా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారనీ వీరిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఐకి విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, షేక్ ఇమ్రాన్షేక్ యూసుఫ్, షేక్ షఫీ, అబూబకర్ సిద్ధిక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సారూ.... కాలువల్లో మురికి కూపం

- ప్రజలే కాలువలో పూడిక తీసుకుంటున్న వైనం
- మురుగు కాలువల్లో పూడిక తీపించండి
- స్లోగన్స్ కే పరిమతం అయిన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్3):మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలో పలువిధుల్లో కాలువలు పూడికతోదర్శనం ఇస్తున్నాయి.తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో గల ఎస్ సి హాస్టల్ సమీపంలో పలుదుకాణాల ముందు కాలువలు పూడి మురుగు నీరు పోలేని పరిస్థితి నెలకొనీ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం గా ఆ దుకాణ యజమానులుస్వయంగా డబ్బులు వెచ్చించి పూడికను తీసుకున్న పరిస్థితి నెలకొన్నది. అంతేకాకుండా తర్లుపాడు గ్రామం లో శివాలయం వద్ద, ఓల్డ్ బ్యాంకు బజార్, రజక బజార్, ముస్లిం బజార్ లో కాలువలు పూడి చిన్నపాటి వర్షం పడితే మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని ఆ వీధి ప్రజలు వాపోతున్నారు.మురుగుకాలువల పరిస్థితి అస్తవ్యస్తంగాఉందని దశాబ్దాల క్రితం నిర్మించిన కాలువలు అవడం ఆధునికరణకు నోచుకుపోవడంతో సమస్య మరింత తీవ్రం అవుతుందని కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవటం,కాలువల్లో చెత్తను తొలగించక పోవటం తో కాలువలు పూడి మురుగు నీరు పారడం లేదని ప్రజలు విస్మరిస్తున్నారు.మురుగు నీరు రోడ్డుపై ప్రవహించడం,మురుగు నీరు కాలువల్లో నిలబడడం వలన దుర్గంధం వెదజల్లి దోమలు బెడదా ఎక్కువ గా ఉందని ప్రజలు వాపోతున్నారు.ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర అంటూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న స్వచ్ఛత అనేది ఎక్కడ కనపడటం లేదుఅని ఫోటోలకు స్లోగన్స్ కె పరిమితం అవుతుందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.తర్లుపాడు గ్రామానికి అసలు పంచాయితీ కార్యదర్శి ఎవరు లేకపోవడంతో ఇంచార్జీ గా బాధ్యతలు ఇస్తుందడంతో రోజుకో ఇంచార్జీ మార్పుతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నామని వాపోతున్నారు. ఇకనైన ఉన్నత అధికారులు స్పందించి కాలువలు పూడిక తీపించేల చర్యలు తీసుకోవాలని తర్లుపాడు గ్రామ పంచాయితీకి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించేల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





శివాలయం సమీపంలో గల మురికి కాలువ వద్ద పందుల విహారం







మురుగు కాలువలో నీరు పోకపోవడం తో పూడిక తీస్తున్న దుకాణ దారులు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఈ నెల తో ముగియనున్న పంటల నమోదు కార్యక్రమం



### – ఏఓ బుజ్జి బాయి

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్3): పెద్ద నాగులవరం, నికరంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయ్ క్షేత్ర సందర్శన చేసి ప్రస్తుతం కంది, పత్తి పంటల ఎక్కువగా సాగులో ఉన్నాయనీ కావున పురుగు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున దీనిని సకాలంలో గుర్తించి పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు తొలి దశలో వేప గింజల కషాయం లేదా1500 పి పి యం వేప నూనె 5 మిల్లీలీటర్ల ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి అని తెలియజేశారు.పంట నమోదు చేయించుకొనుట వలన పంట దిగుబడులను గిట్టుబాటు ధరకు అమ్ముకొనుటకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టపరిహారం పొందుటకు, పంటల బీమా పొందుటకు ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది,గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యువ రచయితలు కవుల కోసమే అనేక సాహితీ వేదిక




అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్3): అనేక సాహితీ వేదిక 3వ సమావేశం బుధవారం పట్టణంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో డా. రెంటాల వెంకటేశ్వరరావు వ్యాససంపుటి ఒకసారి ఆలోచిద్దామా?ను గణిత ఉపాధ్యాయులు టి.వి.ఎన్. మల్లీశ్వరి ఆసక్తికరంగా పరిచయం చేశారు.టెట్సుకో కురొయనాగి ప్రసిద్ధ రచన రైలుబడి గురించి కవి, రచయిత అన్నపురెడ్డి వీరారెడ్డి చక్కని ప్రసంగం చేశారు.ఆలూరి బైరాగి శతజయంతి సంవత్సరం సందర్భంగా బైరాగి జీవితాన్ని, రచనలను, తాత్త్వికతను తెలియజేస్తూ ఆగమగీతి లోని కొన్ని కవితలను మంత్రి కృష్ణ మోహన్ చదివి వినిపించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సర్వశ్రీ చక్కిలం శ్రీధర్, ఒద్దుల రవిశేఖర్, మంత్రి రవికుమార్, పవని భానుచంద్రమూర్తి, నటుకుల శంకర్, చింతల సుధాకర్, కాలంరాజు వేణుగోపాల్, మార్తాల శ్రీనివాసరెడ్డి, ముద్దా వెంకటేశ్వర్లు, మఱ్ఱిపూడి రామకృష్ణ పాల్గొని తమ అభిప్రాయాలను, స్పందనలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి కృష్ణమోహన్, చక్కిలం శ్రీధర్, సాహితీ వేదిక నిర్వాహకులు పాల్గొన్నారు.



# అరటి సాగులో ఫర్టిగేషన్ విధానం పై రైతులకు శిక్షణ కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్ 3): వెల్లుపల్లి గ్రామము గిద్దలూరు మండలం లో ఆత్మ వారి ఆధ్వర్యం లో ఉద్యాన రైతులకు అరటి సాగులో బిందు సేద్యం ద్వారా ఎరువులు అందించే ఫర్టిగేషన్ విధానం పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన అసోసియేట్ డీన్ ఉద్యాన కళాశాల, చినలత్రపీ, కందుకూరు సి వి విజయ భాస్కర్ మాట్లాడుతూ అరటిచెట్టు అధిక మొత్తంలో పోషకాలు అవసరం పడుతుందనీ మట్టిలో ఉండే పోషకాలు మాత్రమే చాలవన్నారు. సగటుగా ఒక మొక్కకు 20 కిలోల ఎఫ్ వై యం, 200 గ్రాములు నైట్రోజన్, 60-70 గ్రాములు ఫాస్ఫరస్, 300 గ్రాములు పొటాషియం అవసరం అవుతుంది అన్నారు. ఒకటన్ను దిగుబడి కోసం అరటిచెట్టు 7-8 కేజీల ఎన్, 0.7-1.5కేజీల పి , 17-20 కేజీల కే అవసరం అవుతుంది అన్నారు.సాధారణంగా రైతులు ఎక్కువగా యూరియా వాడతారు, కానీ ఫాస్ఫరస్ మరియు పొటాష్ తక్కువగా వేస్తారు.సాంప్రదాయ ఎరువులు వాడితే ఎన్ (వర్షంతో కలసి పోవడం, ఆవిరైపోవడం వంటివి), పి,కేలు(మట్టిలో బంధింపబడిపోవడం) వలన నష్టాలు వస్తాయి. ఈ సమస్యను నివారించడానికి డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులు ఇవ్వడం మంచిది. దీని వలన 25-30% దిగుబడి పెరుగుతుంది. అదనంగా శ్రమ సమయం కూడా ఆదా అవుతుంది అన్నారు సిగతోక ఆకు మచ్చ తెగులు గురుంచి వివరించారు.

అరటిలో ముఖ్యంగా సిగటోకా ఆకు మచ్చ తగులు ఎక్కువగా విస్తరిస్తోంది అన్నారు. ఈ తెగులు అన్ని కాలాల్లోనూ పంటను ఆశిస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, అంటే జూన్ నుండి నవంబర్ నెలల వరకు దీని తీవ్రత ఎక్కువగా ఉంటుంది.తెగులు లక్షణాలు చూసుకున్నట్లు అయితే ఆకుపై మొదటగా చిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి.క్రమేపి ఇవి పెద్దగా మారి బూడిద రంగులోకి మారతాయనీ తెలిపారు తోట్టులో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ, తోటను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలనీ తెలిపారు.సిఫారసు చేసిన మోతాదులో ఎరువు వాడాలనీ వర్ష కాలం ప్రారంభం ముందు తెగులు ఎక్కువగా సోకే రకాలపై మాంకోజెబ్ 2.5 గ్రాముల మందును 1 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలనీ, వర్ష కాలం లో తెగులు వ్యాప్తి పెరుగుచున్నచో ప్రాపికనోజోల్ 1మి.లీటర్ నీటికి కలిపి 2-3 సార్లు 20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలనీ తెలిపారు.ఈ విధంగా అరటితోటను సిగటోకా తగుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు.ఉద్యాన శాఖ అధికారి శ్వేత మాట్లాడుతూ అరటి పండు పరిమాణం నాణ్యత పెంచుటకు గెలల లోని ఆఖరి హస్తం విచ్చుకున్న 5 వ రోజు 15 వ రోజు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు.





# హరితహారం లో మొక్కలు నాటి రక్షించాలి

అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్ 3):హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నాటిన మొక్కలను సంరక్షించాలని పిడి జోసప్ కుమార్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలలోని రాజంపల్లి గ్రామంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఉన్న కోనేరు ను పరిశీలించారు.ఆనంతరం మండలంలోని పలు గ్రామంలో ఉద్యానవన పంటలను పరిశీలించారు.రైతులకు పలు సలహాలు,సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీడి నిర్మలాదేవి, ఏపిఓ సుజాత, ఈసి మంత్రునయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# చల్లగిరికిల సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 3): మండలం లోని చల్లగిరికిల గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని బుధవారం కనిగిరి ఎంపీడీవో ఓరుగంటి ప్రభాకర్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ అటెండెన్స్, ఇన్ టైం లోపల లేని వాళ్ళకి మెమో ఇష్యూ చేసినట్లు తెలిపారు.అలాగే ఆ గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ కార్యక్రమం కూడా పరిశీలించారు.

# కొండపి పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించిన కనిగిరి డీఎస్పీ యశ్వంత్



అగ్ని న్యూస్,కనిగిరి (సెప్టెంబర్ 3): కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ బుధవారం కొండపి పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, వివిధ రిజిస్టర్లు, కేసు డైరీస్, పెండింగ్ కేసులు, రికార్డుల సంరక్షణ, సిబ్బంది పనితీరును సవివరంగా పరిశీలించారు.పోలీస్ అధికారులతో, సిబ్బందితో సమావేశమై కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు ఇచ్చారు. గ్రామస్థాయి సమస్యలపై జిఎంకె లతో కూడా సమావేశమై చర్చలు జరిపి, శాంతిభద్రతల కోసం తగిన మార్గదర్శకాలు అందించారు. ప్రజల భద్రత, సమస్యల పరిష్కారంలో ప్రకాశం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటానని డీఎస్పీ యశ్వంత్ తెలిపారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)